**6 ఐపీఓలు.. అన్నీ హిట్టు:** ప్రైమరీ మార్కెట్ పబ్లిక్ ఇష్యూలతో కళకళలాడుతోంది. ప్రస్తుతం 6 కంపెనీల ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉన్నాయి. అన్నింటికీ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఎన్‌ఎస్‌ఈ డేటా ప్రకారం.. మోతీసన్స్ జువెలర్స్ ఆఫర్ రెండో రోజు నాటికి, ఇష్యూ సైజుకు 51.36 రెట్ల బిడ్లు లభించాయి. సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్‌కు 2.42 రెట్లు, ముత్తూట్ మైక్రోఫిన్‌కు 2.83 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించింది. కాగా, ముఫ్తీ బ్రాండ్‌నేమ్‌తో డెనిమ్ వస్త్రాలను విక్రయించే క్రెడో బ్రాండ్స్ మార్కెటింగ్ ఇష్యూ తొలి రోజు నాటికి 2 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా.. ఆర్‌బీజెడ్ జువెలర్స్‌కు 2.27 రెట్లు, హ్యాపీ ఫోర్జింగ్స్‌కు 2.31 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి.